ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి



# గుట్టను తవ్వేస్తున్నారు

## నిమ్మకు నీరెత్తినట్లు అధికార యంత్రాంగం



భిక్కనూర్ జనవరి 27(ప్రజాజ్యోతి)

బిక్కనూరు మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామ శివారులో ఉన్న గుట్టలు గత పది సంవత్సరాల నుండి తెగ తవ్వేస్తున్నారు. ఈ గుట్టకు అనుమతులు ఎక్కడివి. అంతా జీరో, ఈ జీరో వ్యాపారంతో గుప్తా దారులు దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. ఆ గ్రామంలో కొందరిని బలి పశువుల, వారి తొత్తులుగా మార్చుకొని, ఎంతో కొంత థాయిలాండ్ అప్పజెప్పి, ఆశ చూపి ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించాలని అంతరంగా పనులు చేయించుకోవడం, గ్రామస్తుల అభిప్రాయం లేకుండానే పరిమితులు లేకుండా అని గుట్టలు తెగత వేస్తున్నారు.

- మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల
# షెడ్యూల్ విడుదల

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 27. (ప్రజాజ్యోతి)**

నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు -- 2026 రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం జరిగింది.

- మిగతా 2లో..

## బాలికల భద్రతపై
# రాజీ లేదు

నిర్లక్ష్యానికి కఠిన శిక్షలు తప్పవు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.
పాఠశాలల్లో భద్రత లోపిస్తే అధికారులే బాధ్యులు.
బాలికల విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.
భోజనం నుంచి భద్రత వరకూ కట్టుదిట్టమైన ఆదేశాలు.

2 లో



## తక్కువ ధరకే బంగారం ఇస్తా అని
# మోసం

**పోలిస్టేషన్ లో బాధితుడికి దక్కని న్యాయం**
**- రూ.54 లక్షలకు కుచ్చు టోపి పెట్టిన వైనం.**
**- సిపి చొరవ చూపి న్యాయం చేయాలి**

**ఆర్మూర్,జనవరి 27 (ప్రజాజ్యోతి)**

ఆర్మూర్, నమ్మకం మీద సాగిన బంగారం వ్యాపారన్ని,బంగారు వర్తకుడిని నమ్మించి నట్టేట ముంచిన ఘటన ఆర్మూర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.ఆర్మూర్ లో బంగారు వ్యాపారం పాత బస్టాండ్ లో నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో తండ్రి కొడుకులైన ఇద్దరు. ఇతరుల వద్ద నగదు రూపంలో

- మిగతా 2లో..





# గుట్టను తవ్వేస్తున్నారు

ఇంకా తవ్వుతూనే ఉన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనరేజీ చెల్లించే విధానం అంతా సుముఖమేనా..? లేక జీరో మాల్.. డక్కలు కొట్టడమేనా..? సీనరేజీ చెల్లించినట్లయితే ప్రస్తుతం ఎన్ని క్యూబిక్ మీటర్లకు, ఆ గుట్టకు తవ్విన లెక్కల ప్రకారం ప్రభుత్వానికి ఎంత నిధులను జమ కట్టారు. అనేది గుత్తేదారు పక్కాగా ప్రభుత్వానికి సమాచారం ఇస్తున్నారా.. ఇంత జరిగినా ఈ రహస్యాన్ని అధికారులు బట్టబయలు చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి?
ఆ గుట్ట ఒకప్పుడు ఎంత ఉండేది ఇప్పుడు ఎంత ఉంది. దీనిపైన ప్రభుత్వ చర్యలు పట్టవా..? ప్రభుత్వానికి సీనరీ చెల్లించిన దాఖలాలు ఎక్కడ? ఒకప్పుడు ఎన్ని క్యూబిక్ మీటర్లు తవ్వుకోవాలో పర్మిషన్ ఎంత ఉందో ఆ దేవుడికే తెలియాలి. అలాంటిది వేల క్యూబిక్ మీటర్లే కాకా లక్షల క్యూబిక్ మీటర్లు కూడా తవ్వడం జరిగింది ఇంత జరిగిన అధికారులు అటువైపు కన్నీటి చూడడం లేదు. దీని వెనకాల రాజకీయ కోణం ఉందా ఉంటే అధికారులు ఏం చేస్తున్నారు. ఇలా ఈ గుట్టలు తవ్వాలంటే బాంబులు పేల్చాల్సిందే ఇలా పేల్చిన బాంబుల వలన అనేక వాయి కాలుష్యంతో దట్టమైన పొగతో ఊపిరాడక నానా రోగాలతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు ముఖ్యంగా కాంక్రీట్ మిషన్ వలన డస్ట్ గాలి ద్వారా వ్యాపించి ఊపిరితిత్తులు నిండుతున్నాయి. దీని ద్వారా అస్తమ అలర్జీ శ్వాస కోస్తా వ్యాధులు అనేకం, ఇక ముఖ్యంగా దేశానికి వెన్నుముక రైతు ఆ రైతుకే వెన్నుముక లేకుండా చేస్తున్న వైనం. ఒకప్పుడు ఒక సామెత ఉండేది ఎద్దు ఏడుస్తే వ్యవసాయం పడదు రైతు ఏడిస్తే దేశం బాగుపడదు అనే నానుడి నిజమే అని చెప్పవచ్చు ఎందుకంటే ఈ యొక్క గుట్ట చుట్టుపక్కల ప్రాంతాల వ్యవసాయ బోరు మోటార్లు అండర్ వాటర్ మొత్తం కలుషితం అంతేగాక బోర్లు కూలిపోయాయి. పంటలు పండే పరిస్థితిలో లేవు నీళ్ల కోసం నానా తంటాలు పంటలు పండగ నానా యాసన పడుతున్న రైతాంగం ఇకనైనా రైతుల బాధను పట్టించుకుని అధికారులు గ్రామానికి గ్రామ ప్రజలకు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యవసాయదారులకు మేలు చేసిన వారు అవుతారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



### తక్కువ ధరకే బంగారం ఇస్తా అని

# మోసం

డబ్బులు తీసుకొని బంగారు వ్యాపారం చేస్తున్నరు. ఆన్ లైన్ కంటే తక్కువ ధరలో బంగారం ఇవ్వడం తో పలావురు బంగారం షాపుల వారు అతనితో వ్యాపారం చేసారు.నాలుగు నెలలుగా ముందుగా డబ్బులు చెల్లించి బంగారాన్ని కొనుగోలు చేసే వ్యాపారం సజావుగా సాగింది. బంగారు వర్తక వ్యాపారస్తులు ఈ విషయమై గత కొంతకాలంగా కొంతమంది సదరు వ్యక్తులకు నగదు రూపంలో బంగారాన్ని కొనుగోలు చేశారు.ఈ క్రమంలో స్థానిక ఒక వ్యాపారస్తుడు కి 600 గ్రాముల బంగారం ఇస్తానని చెప్పి దానికి తగ్గట్టుగా రూ.54 లక్షల నగదు రూపాయలు ఇచ్చినట్టు బాధితుడు వాపోయాడు.రెండు రోజుల్లో బంగారం ఇస్తానని చెప్పి బంగారం ఇవ్వకుండా నగదు తీసుకొని మోసగిస్తూ తప్పించుకొని తిరుగుతున్నాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందిచ క పోవడం తో రెడ్ హ్యాండ్ గా పట్టుకొని నిలదీస్తే బాధితుడు డబ్బుల విషయంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ఖాతా చెక్కుపై ఆ మొత్తాన్ని వ్రాసి డబ్బులు డ్రా చేసుకోవాలని చెప్పాడు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకులోకి బాధితులు వెళ్ళగా గతంలోనే ఖాతాను నిలిపివేసినట్లు బ్యాంక్ మేనేజర్ చెప్పాడన్నారు.ఈ విషయంలో విసిగివేజారిన బాధితుడు గత సంవత్సరం 8వ నెలలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చెప్పాడు. బాధితుడుకి సరైన సమాధానం రాకపోవడంతో నిజామాబాద్ జిల్లా సిపి కి ఫిర్యాదు చేశాడు.జిల్లా సిపి బంగారం విషయం లో మోసం చేసిన వ్యక్తి కి సంబందించిన ఆస్తులను నష్ట పోయిన బాధితుడికి అటాచ్ చేయాలని ఆర్మూర్ సిఐ కి ఫోన్ లో ఆదేశించాడు.సీపీ చెప్పినప్పటికి నమ్మించి మోసగించిన వ్యక్తి పై అతని తండ్రి పై ఎలాంటి చర్యలు గాని చార్జిషీట్ దాఖలు గాని చేయడంలో జాప్యం చేస్తున్నారు. అని ఈ విషయమై బాధితులు చెప్పులు అరిగేదాకా స్టేషన్ చుట్టూ తిరిగిన న్యాయం జరగడం లేదని బాధితుడు వాపోతున్నాడు.ఈ విషయమై బంగారు బదిలీ విషయము పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్టు పలు అనుమానాలువ్యక్తమవుతున్నాయి.బంగారం నగదు బదిలీ విషయమై సిపి ప్రత్యేక చొరవ చూపి మోసగించిన వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని మోసపోయినా బాధితుడు వాపోయారు.

### బాలికల భద్రతపై

# రాజీ లేదు

బోధన్ జనవరి 27 (ప్రజాజ్యోతి)

బోధన్ మండలం అమ్దాపూర్?లో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులు, బోధన విధానం, భోజన ఏర్పాట్లు, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్?లను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను నిశితంగా పరిశీలించిన ఆమె బాలికల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులకు పాఠశాల ప్రాంగణంలోకి అనుమతి ఇవ్వకూడదని, విద్యార్థినులను తల్లిదండ్రులు వచ్చినప్పుడే వారి వెంట ఇంటికి పంపాలని ఆదేశించారు. తరచూ ఇంటికి వెళ్తున్న బాలికల విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, వారు ఎందుకు పదేపదే వెళ్లాల్సి వస్తోందన్న అంశాన్ని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలని సూచించారు. ఇటీవల బాన్సువాడ మండలం బోర్లం ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్? లో సంగీత అనే 8వ తరగతి విద్యార్థిని నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన ఘటనను ప్రస్తావించిన కలెక్టర్, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల నిర్వాహకులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని హెచ్చరించారు. బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, విద్యార్థినులతో మాట్లాడి పాఠాలు బోధిస్తూ వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థినులకు చాక్లెట్లు పంపిణీ చేసి, చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని హితవు పలికారు. పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహరీ గోడ నిర్మించాలని, ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చివేయాలని, విద్యుత్ వైరింగ్ సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్?ను కేటాయిస్తామని తెలిపారు. వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎంఈఓ నాగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ఏసిఎల్బి మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:

నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ:28.01.2026 (బుధవారం)
(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)
(సాయంత్రం 5.00 గంటల వరకు)
నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)
(ఉదయం 11.00 గంటల నుండి)
చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణలి : 31.01.2026 (శనివారం)
(పరిశీలన పూర్తయిన వెంటనే)
అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)
(సాయంత్రం 5.00 గంటల వరకు)
అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)
(సాయంత్రం 5.00 గంటలకు ముందు)
నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 (మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)
తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)
పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం)
(ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)
రీ–పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం)
ఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం)
(ఉదయం 8.00 గంటల నుండి )

ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) తక్షణమే అమల్లోకి వచ్చింది.
ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు దక్కిన ఫలితం

- మండలాన్ని అన్ని రంగాల్లో తనదైన మార్కుతో అభివృద్ధి పదంలో
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిస్వార్ధమైన సేవలు
- ప్రకృతి కన్నెర్ర చేసిన సమయంలో ప్రతి ఒక్కరికి ఆసరాగా

**భిక్కనూరు, జనవరి 27 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి సేవలు మండల ప్రజలు వెలకట్టలేనివి. గత సంవత్సరం ఆగస్టు నెలలో ప్రకృతి విపత్తుల సైతం లెక్కచేయకుండా, మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రత్యేక శ్రద్ధ చూపిన విధానం ఆయన నిబద్ధతకు నిదర్శనం. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మండలాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత కూడా ఆయనదే. గత రెండు సంవత్సరాల్లో గ్రామాల్లో పాలన అధికారులు లేకపోవడంతో కుంటుపడుతున్న ప్రజా వ్యవస్థను కార్యదర్శులతో గ్రామాలను గాడిలో పెట్టిన ఘనతను గుర్తించి, గణతంత్ర దినోత్సవం రోజున కామారెడ్డి



ఇందిరాగాంధీ స్టేడియం లో అడిషనల్ కలెక్టర్ ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా అవార్డుతో పాటు,ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు.

# మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి.

## జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్: సురేష్ కుమార్

**సదాశివనగర్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని స్వయం సహాయక సంఘా ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళలను కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు బాలం బాయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాలు చిన్న తరహా వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళా సంఘాలకు సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నాటు కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, పాడి గేదెల పెంపకం గురించి వివరించారు. ౹ావీభీవీజు పథకం క్రింద సబ్సిడీ రుణాలు ఉపయోగించుకొని చిన్నతర వ్యాపార రంగంలో ముందుండాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఫైనాన్స్ రాజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ టార్గెట్ ను జనవరి 31 లోపు పూర్తిచేయాలని సిసిలను కోరారు. గ్రామ సంఘాల్లోనే పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని సూచించారు. అనంతరశీ హనుమకొండ జిల్లా నుంచి సీనియర్ కమ్యూనిటీ బేసిక్ రిసోర్స్ పర్సన్ జ౯ా జ్యోతి సరళ పాల్గొని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల్లో ప్రతి నెల పొదుపులు, అప్పులు, బ్యాంకు రుణాలు, శ్రీనిధి అప్పులు తీసుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలని అంశాలపై సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు.



గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో కట్టుబాట్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ సంఘాల్లో పాలకవర్గ సభ్యుల విధులు బాధ్యతలపై వివరించడం జరిగింది. కోటి మంది మహిళలను కోటేశ్వర్లు చేయాలని ఉద్దేశంతో గ్రామాల్లోని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని వివరించారు. గ్రామ సంఘాల నుంచి అధ్యక్షులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఏ పి ఎం ప్రసాద్ మాట్లాడుతూ. మహిళా సంఘాల సభ్యులందరూ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుండాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బలంభాయ్, సీసీలు అంజాగౌడ్, అంజయ్య, రాజు, భూమయ్య, ప్రతాప్, నరేందర్ రెడ్డి, అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జీవితంలో మానసిక ఆరోగ్యం ముఖ్యమైనది

**సోషల్ మీడియా వ్యసనం యువతను తప్పుదోవ పట్టిస్తోంది**
**సైబర్ మోసల పట్ల జాగ్రతాగా ఉండాలి**
**యువతలో పెరుగుతున్న ఒత్తిడి**

**సదాశివనగర్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివ నగర్ మండల మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొని మానసిక ఆరోగ్యం, సామాజిక మాద్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగంలో యువత, ప్రజలు మరియు సైబర్ నేరాలుఅంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సోలంకి రవళి మాట్లాడుతూ.. కుటుంభంలో మానసిక ప్రశాంతత కోల్పోతే కుటుంభం మరియు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పిల్లలు చదువుపుపై ప్రత్యేక శ్రద్ద చూపించరు కుటుంభం మానసికంగ ఆరోగ్యంగా ఉన్నప్పుడు అన్నీ సక్రమమంగా జరుగుతాయన్నారు. ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు విపరీతంగా పెరిగిపోయింది. పిల్లలు మరియు పెద్దలు తేడా లేకుండా మాదక ద్రవ్యాలకు బానిస అయి విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, సామజిక మాధ్యమాల (వాట్సప్, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్, యూట్యూబ్ మొదలగునవి) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే దైర్యంగా ఎదుర్కోవాలని అని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి ఒకవేళ మోస పోయాము అని తెలిస్తే 1930 కి వెంటనే కాల్ చేసి తెలియజేయగలరన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బలంబాయి, ఏ పి యం ప్రసాద్, ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు అమృత రాజేంధర్, సిసిలు ఆంజనేయులు, నరేందర్, లత, గ్రామ సంఘల అధ్యక్షులు సీసీ లు పాల్గొన్నారు.




# విదేశాల్లో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థి పాఠశాలకు బహుమతి



**రాజంపేట జనవరి 27 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థి అయిన కొత్తిమీర్ కర్. హర్షవర్ధన్ ఇటీవల విదేశాల్లో ఉద్యోగం సాధించిన సందర్భంగా, తాను విద్యనభ్యసించిన పాఠశాలకు తనవంతు సహాయంగా ఒక భారీ సౌండ్ బాక్స్?ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ, ఈ పాఠశాలలో చదవడం తన జీవితంలో ఒక అదృష్టంగా భావిస్తున్నానని, తనకు విద్యాభ్యాసానికి పునాది వేసిన విద్యాలయానికి ఏదైనా చేయాలనే తపనతో ఈ బహుమతి అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థి చేసిన ఈ సేవను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బాని శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు పండరినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు



**భిక్కనూరు, జనవరి 27(ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్ర వైద్య సిబ్బంది సేవలకు గాను 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతుల మీదుగా, హెల్ప్ అసిస్టెంట్ సతీష్, నర్సింగ్ ఆఫీసర్ హరిత, భిక్కనూరు ఏ సబ్ సెంటర్ సంతోషి లకు ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి దివ్య,వైద్య విస్తరణాధికారి వెంకటరమణ వైద్య సిబ్బందిని అభినందించడం జరిగింది.

# బంజారా భవనానికి స్థలం కేటాయించాలని ఆర్డీవో కు వినతి ..

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),జనవరి27(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో బంజారా భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవోకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు దేవాసోత్ రమేష్ నాయక్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా తమ ఆచార వ్యవస్థ,సంప్రదాయాల పరిరక్షణకు బంజారా భవన్ నిర్మాణం అవసరమని ఇందుకోసం ఒక 20 గుంటల స్థలాన్నిమండల కేంద్రంలో కేటాయించాలని,దీనివల్ల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొర్ర బన్సీలాల్, బెజ్జగం చేరువు ఉప సర్పంచ్ పీక్ల నాయక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లోకి అడుగులు

## – రాజంపేట మండల సర్పంచ్ ఫోరమ్‌కు యువ నాయకత్వం



**రాజంపేట, జనవరి 27 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షునిగా ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా ధరవత్ రాజును సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించగా, యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తమైంది. అతి చిన్న వయసులోనే గ్రామ సర్పంచిగా ఎన్నికై, తక్కువ కాలంలోనే మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం ఎర్ర విక్రాంత్ రెడ్డికి దక్కిన విశేష గౌరవంగా పలువురు అభిప్రాయపడ్డారు. యువ సర్పంచ్?గా ఆయన సాధించిన ఈ విజయాన్ని మండల వ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. ఉన్నత విద్యలు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూసి అలసిపోయిన యువత పెద్ద సంఖ్యలో రాజకీయ రంగంలోకి అడుగులు వేస్తూ, ప్రజాసేవనే లక్ష్యంగా చేసుకుని ముందుకు వస్తున్న దృశ్యం మండలంలో కనిపిస్తోంది. ఉద్యోగాల కోసం వలస వెళ్లడం కంటే, పుట్టిన గ్రామంలోనే ఉండి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో యువత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయాలు సాధించడం గమనార్హం. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వమే తమ లక్ష్యమని నూతనంగా ఎన్నికైన నాయకులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో అన్నదమ్ముల్లా, కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఉండుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా గ్రామ పాలనకు కొత్త దిశ, కొత్త ఆలోచనలు వచ్చాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాజంపేట మండలంలో యువ సర్పంచుల నాయకత్వం భవిష్యత్తులో మరింత అభివృద్ధికి బాటలు వేస్తుందనే ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# పాఠశాలలో దివ్యాంగులకు ఫిజియోథెరపీ

## – ఎంఈఓ ఆనంద్ రావు




**రామారెడ్డి జనవరి 27 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల బాలికల ఉన్నత పాఠశాలలో గల దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రం యందు ఫిసియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అక్షయ్ కుమార్ ఫిజియోథెరపిస్ట్ పిల్లలకు సేవలందించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయడం వల్ల శారీరక వైకల్యాన్ని కొంత వరకు నయం చేసి సాధారణ విద్యార్థులతో కలిసి చక్కగా విద్యను అభ్యసించే విధంగా ఆత్మస్థైర్యంతో ఎదిగే విధంగా చేయవచ్చునని తెలియజేశారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు మాట్లాడుతూ.. ప్రతి వారం రెండు సార్లు మంగళ మరియు శుక్రవారం క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైన విద్యార్థులు తల్లిదండ్రుల సహాయంతో వచ్చి సద్వినియోగం చేసుకొని వారి వైకల్యాలను తగ్గించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు,దివ్యాంగుల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# సీఎం పర్యటించిన నియోజక వర్గానికి నయా పైసా రాలే...

**-కాంగ్రెస్ పార్టీ హామీల పేరిట కాలయాపన చేసి అధికారం అనుభవిస్తుంది**
**-పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి**
**-ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్**

**నాగిరెడ్డిపేట్,జనవరి27(ప్రజాజ్యోతి):**

గత ఆరు నెలల క్రితం నియోజక వర్గంలో కురిసిన భారీ వర్షాలతో భారీ పంట నష్టం,ఆస్థి నష్టం సంభవిస్తే స్వయంగా సీఎం పర్యటించిన నియోజక వర్గానికి నయా పైసా రాలేదాని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎద్దేవా చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసం చేస్తుందని,నమ్మి ఓట్లు వేసిన పాపానికి ప్రజల అనుభవిస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నాఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన పేర్కొన్నారు.ఎన్నికలలో అబద్ధపు హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలం అయిందని,హామీలపై కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేసి అధికారం అనుభవిస్తుందని అన్నారు.ఎలారెడ్డి ఎమ్మెల్యే విహార యాత్రలకే తప్ప నియోజకవర్గానికి చేసిందేమి లేదని,కేవలం సోషల్ మీడియా కేంద్రంగానే ప్యాకేజీలే తప్ప,వాటితో నియోజక వర్గానికి చేసిందేమి లేదని ఆరోపించారు.గత ఆరు నెలల క్రితం నియోజక వర్గంలో కురిసిన భారీ వర్షాలతో నాగిరెడ్డిపేట్ మండలంలో వేల ఎకరాల్లో పంట మునిగిందని,ఇప్పటివరకు రైతులకు ఎలాంటి నష్ట పరిహారం అందించలేదని పంట నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే మళ్లీ (పునః )శంకుస్థాపనలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

**ఊసే లేని రైతు భరోసా......**

ఎన్నికల స మయంలో రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా రైతుభరోసా ఇవ్వడంతోపాటు,కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక భరోసాపై కాలయాపన చేస్తుందని .యాసంగి సీజన్?లో ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వక పోవడంతో చిన్న,సన్నకారు రైతులు ఇటు వ్యవసాయ కూలీలకు డబ్బులు చెల్లించడంతోపాటు ఎరువులకు డబ్బులు ఖర్చు అవుతుండడంతో రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,సర్పంచులు గులపల్లి లక్ష్మి,సాయిలు,వంశీకృష్ణ గౌడ్,బాల్య నాయక్,మహేందర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,నారాయణ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఆజాద్ హిందూ యువజన ఆధ్వర్యంలో క్యారం బోర్డు పోటీలు



**రామారెడ్డి జనవరి 27 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఆజాద్ హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో 26 జనవరి పురస్కరించుకొని క్యారం బోర్డ్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో క్యారం సింగిల్ విన్నర్ రామా గౌడ్, రన్నర్ ఆసిఫ్, డబుల్స్ పోటీ విన్నర్ శ్రీధర్ గౌడ్ వర్సెస్ తేజ సిరిపురం, రన్నర్ విజేతలు నాగరాజు శర్మ వర్సెస్ మహేష్ గౌడ్ లు ఈ పోటీలలో గెలుపొందడం జరిగిందని నిర్వాహకులు స్వామి, ఆజాద్ హిందూ యోజన సభ్యులు తెలపడం జరిగింది.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 27**

బీబీపేట మండలంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై కొండా విజయ్ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.రోజువారీ జీవితంలో రోడ్డు వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలకు దారి తీసే నిర్లక్ష్యపు అలవాట్లు మరియు వాటిని ఎలా నివారించవచ్చో స్పష్టంగా అవగాహన కల్పించారు.

ప్రత్యేకంగా రోడ్డు పై నడిచేటప్పుడు ఏ వైపు నడవాలి, ఫుట్?పాత్ లేనప్పుడు రోడ్డు ఎడమ వైపునే నడవాల్సిన అవసరం ఉందని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ మరియు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించాల్సినఅవసరం ఉందని హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ మరియు సీట్?బెల్ట్?లు ప్రమాద సమయంలో ప్రాణాలను ఎలా కాపాడుతాయో ఉదాహరణలతో సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఐ కొండా విజయ్ మరియు పోలీస్ సిబ్బంది మరియు యువకులు, వాహన దారులు, మహిళలు పాల్గొన్నారు.

## కాలబైరవ స్వామికి ప్రత్యేక పూజలు





**రామారెడ్డి జనవరి 27 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులు భారీ ఎత్తున స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. తదుపరి ఆలయం తరఫున భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సిబ్బంది నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## -ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

**నాగిరెడ్డిపేట్,జనవరి27(ప్రజాజ్యోతి):**

రానున్న వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు,సర్పంచులతో మంచి నీటి సరఫరా,ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ పంచాయతీలలో ప్రజలు నీటి ఇక్కట్లు పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని దీనికోసం ఫిబ్రవరి 1 నుంచి 20 తేదీవరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో అవసరమైన చోట్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు మిషన్ భగీరథ సిబ్బందికి ఇంట్రా విలేజ్? లీకేజీలు అరికట్టాలని తెలిపారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని సాధించాలని,పూరిగుడిసె,అద్దెకు ఉంటున్న లబ్దిదారులను



గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ రాజకుమార్,ఏపీవో సాయిలు,ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నర్సింగ్ రావుపల్లిలో పారిశుద్ధ పనులు

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 27**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్?రావుపల్లి గ్రామంలో మంగళవారం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే దిశగా పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ అంజలి దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి పర్యవేక్షణలో గ్రామంలోని మురికి కాలువలను పూర్తిగా శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, వాటిపై విస్తరించిన పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి దేవి మాట్లాడుతూ.. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ సూచనలను పాటించాలని గ్రామస్తులను కోరారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు అభిషేక్, కారోబార్ నందు, నాయకులు రమేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

## జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పాల్గొని రైతులకు కీలక సూచనలు

## గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఏఈ ఓ దేవేంద్ర

**కామారెడ్డి రూరల్ జనవరి 27 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు విధానాలు, పంటలలో వచ్చే పురుగులు--తెగుళ్ల నియంత్రణ పద్ధతులు, అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు.

వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి లాభాలు పెంచుకునేందుకు శాస్త్రీయ పద్ధతులే మార్గమని పేర్కొన్నారు. పాత పద్ధతులకు బదులు శాస్త్రీయ సాగు విధానాలను అవలంబిస్తే పంట దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని, రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.ఈ రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు ఉపయోగకరమైన అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగాయూరియా సరైన మోతాదులో వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. యూరియా అధికంగా వాడటం వల్ల మట్టికి నష్టం కలుగుతుందని, అవసరానికి తగ్గట్టుగా వాడితేనే పంటలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.

తేనెటీగల పెంపకం ద్వారా వ్యవసాయానికి అనుబంధంగా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. తేనెటీగల వల్ల పరాగసంపర్కం పెరిగి పంట దిగుబడులు కూడా పెరుగుతాయని వివరించారు.



రైతు గుర్తింపు కార్డుల (ఫార్మర్ ఐడి నమోదు ప్రక్రియపై పూర్తి వివరాలు అందించి, ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు గుర్తింపు కార్డు ద్వారా ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని తెలిపారు.

పాడి పరిశ్రమ అభివృద్ధిపై అవగాహన కల్పిస్తూ, పశుపోషణ ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.

రైతులు ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి తప్పకుండా హాజరై, వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి తమ సమస్యలు, సందేహాలను నివృత్తి చేసుకోవాలని, అలాగే నూతన సాంకేతికతలను అనుసరించి పంట దిగుబడులు పెంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఏఈఓ దేవేంద్ర, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సొంత నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 27**

బీబీపేట మండలంలోనీ మల్కాపూర్ గ్రామంలో మంగళవారం మరుగుదొడ్లను సర్పంచ్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మహిళా మండలి కేంద్రంలో మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహిళా మండలి మహిళలు సిరిగాద స్వామిని అడగగా వెంటనే స్పందించి తన సొంత నిధులు దాదాపు 50 వేల రూపాయల తో మరుగుదొడ్లను నిర్మించి మహిళా మండలి కి అప్పజెప్పడం. జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రామగళ్ళ నాగరాజు, సిరిగదస్వామి, మరియు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ తీర్మానం మేరకే భవన నిర్మాణం చేపట్టాలి



**నాగిరెడ్డిపేట్,జనవరి27(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ తీర్మానం మేరకే పంచాయితీ నూతన భవన నిర్మాణం చేపట్టాలని బేజ్జం చెరువు తండా సర్పంచ్,పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా నాగిరెడ్డిపేట మండలంలోని బెజుగం చెరువు తాండాలో అందరికి ఆమోదయోగ్యమైన స్థలాన్ని గుర్తించి ఆ స్థలంలోనే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేశామని,గ్రామస్థులందరికి అనువైన స్థలంలో భవన నిర్మాణం చేపట్టాలని కోరగా కొందరు రాజకీయకక్షతో మా గ్రామాభివృద్ధికి,అడ్డుకుంటున్నారని, అధికారులతో కుమ్మక్కై అటవీ ప్రాంతానికి దగ్గరగా నిర్మాణం చేపడతామని తమతో వాగ్వాదానికి దిగుతున్నారని,దీనిపై జిల్లా అధికారులు విచారణ చేపట్టి గ్రామపంచాయతీ తీర్మానం మేరకు అందరికి అనువైన స్థలంలోనే గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.

# ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

**నాగిరెడ్డిపేట్,జనవరి27(ప్రజాజ్యోతి):**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డిపేట మండలం నుంచి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన,సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ విజయ్,ఏపీఎం రాంనారాయణ గౌడ్ లను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ,సర్పంచ్ సాయిలు,నాయకులు శ్రీనివాస్ గౌడ్,నారాయణ తదితరులు ఉన్నారు.



# చదరంగంతో విద్యార్థుల మేధస్సుకు పదును

-పిల్లల ఆలోచన శక్తి ఏకాగ్రత పెంచేందుకు దోహదం
- చదరంగం ఆట మాత్రమే కాదు
-జీవితాన్ని నేర్పించే గురువు సైతం





**భిక్కనూరు, జనవరి 27 (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 1:20 ప్రాతిపాదికన చదరంగం బోర్డుల పంపిణీ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెస్ క్లబ్ ఫౌండర్ మరియు చైర్మన్ శ్రీ సుధీర్ కోదాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు సుదీర్ విద్యారంగానికి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ్ పాండే ఫౌండేషన్ కాకతీయ సౌండ్ బాక్స్ టెక్నాలజీ సాఫ్ట్వేర్ కంపెనీ నేత రాజారెడ్డి సౌజన్యంతో సుధీర్ కోదాటి దాదాపు 500 చెస్ బోర్డులను ప్రభుత్వ పాఠశాలలకు బహకరించడం తో సభలో హర్షధ్వనులు మోగాయి ఈ సందర్భంగా సుధీర్ కోదాటి మాట్లాడుతూ...... ప్రస్తుతం ఉన్న పిల్లలు ఎంతో విలువైన తమ బాల్యాన్ని కోల్పోతున్నారని, మొబైల్లో లీనమై ఇండోర్ గేమ్ అయినా చదరంగం లోని గమ్మత్తును వాళ్లు ఆస్వాదించలేకపోతున్నారని, "ఇది కేవలం ఆట మాత్రమే కాదు - అది జీవితాన్ని గాడిలో పెట్టే గురువు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చదువుతోపాటు మేధో వికాసం కూడా అత్యంత అవసరమని, చదరంగం వంటి మేధస్సును పెంపొందించే ఆటలను పాఠశాల స్థాయిలో ప్రోత్సహించడం వల్ల విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని ఈ దిశగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సుధీర్ కోదాటి సేవలు పూర్తిగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సాగిస్తూ రాజకీయాలకు అతీతంగా ఆదర్శ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందించాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ కోదాటి విదేశాల్లో స్థిరపడి కూడా మాతృదేశం మాతృభూమిపై చూపుతున్న మమకారము ఆదర్శనీయమని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మీద వికాసానికి చదరంగంను ఉద్యమంలా తీసుకెళ్లడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వాలే ఆశ్చర్య పోయాలా సేవా కార్యక్రమాలు చేపడుతున్న సుధీర్ కోదాటి ఆలోచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి కొనియాడారు. అదేవిధంగా సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నారాయణ గుప్తా.... చదరంగం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టి కోణం సమస్య పరిష్కార నైపుణ్యం పెరుగుతుందని ఈ ఆలోచనలను క్షేత్రస్థాయిలోకి తీసుకొచ్చిన సుధీర్ కోదాటికి ప్రత్యేక అభినందనలు తెలిపాడు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధరాంరెడ్డి మాట్లాడుతూ... చదరంగం విద్యార్థుల మేధస్సుకు వ్యాయామం లాంటిది అని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యతో పాటు మానసిక ఆరోగ్యానికి బాటలు వేసిన వాళ్లమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజు, ఆలయ చైర్మన్ వైస్ చైర్మన్ లింబాద్రి దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, ఎస్ ఐ ఆంజనేయులు, చేసిన నెట్వర్క్ క్లబ్ సభ్యుడు కిరణ్ రెడ్డి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇస్రోజీవాడి గ్రామంలో రాత్రిపగలు తేడా లేకుండాగేటు వాల్ రిపేర్ గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్

ప్రజల భద్రతకు పెద్దపీట వేసిన సర్పంచ్ చిందం మల్లేష్



**కామారెడ్డి రూరల్ జనవరి 27 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామాభివృద్ధికి నిదర్శనంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ నాయకత్వంలో --గేటు వాల్ రిపేర్ పనులు రాత్రి--పగలు అనే తేడా లేకుండా చేపట్టించి విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో గేటు వాల్లు పాడైపోయి ప్రమాదకర స్థితిలో ఉండటంతో ఈ సమస్యను గమనించిన సర్పంచ్ మల్లేష్ వెంటనే స్పందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా పనులను ప్రారంభింపజేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించడం విశేషం. నాణ్యమైన మెటీరియల్?తో, రిపేర్ పనులు చేయించడంతో గ్రామంలో భద్రత మరింత పెరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అజిత్ పూర్తి స్థాయిలో సహకరించి, సర్పంచ్?కు తోడుగా నిలిచిన వార్డు సభ్యుల సేవలను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల భద్రత, సౌకర్యమే మా ప్రధాన లక్ష్యం. సమస్య ఏదైనా సరే వెంటనే స్పందించి పరిష్కరించడమే మా బాధ్యత. ఇస్రోజీవాడి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పాలకవర్గంతో కలిసి నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు.

ఈ రిపేర్ పనులతో గ్రామంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల చర్యలను వారు కొనియాడారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ఆరోగ్యశాఖ సభ్యురాలు





- వైద్యాధికారి పర్వీన్ సుల్తానా

**భిక్కనూరు,జనవరి 27 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రోజు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బృందంలోని సభ్యురాలు వైద్యాధికారి పర్వీన్ సుల్తానా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి రిజిస్టర్ ను, ప్రతి రూమును క్షుణ్ణంగా పరిశీలించింది. ఫార్మసీని సందర్శించి ఆరోగ్య కేంద్రంలో ఉపయోగిస్తున్న మందుల వివరాలను రేబిస్ వ్యాక్సిన్ నిలువలను అడిగి రిజిస్టర్ లను చెక్ చేసి రిజిస్టర్ లో ఉన్న విధంగా స్టాక్ ఉందా లేదా అని ఫార్మసిస్ట్ ని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ ల్యాబ్ టెక్నీషియన్ వనస్థలిని ప్రతిరోజు చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి చేసే విధానం గురించి తెలుసుకొని రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం లేబర్ రొమ్ము వ్యాక్సిన్ నిల్వ ఉంచే రూమును వార్డును తిరిగి పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను ప్రాంగణంలోని మొక్కల పెంపకాన్ని చూసి సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిని అన్ని విధాలుగా సమయస్ఫూర్తితో నడిపిస్తున్నందుకు వైద్యాధికారి దివ్యా, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్న ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ లను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆసుపత్రి రిజిస్టర్లో తన అనుభవాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్'పై అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్: జనవరి 28:**

డిచ్పల్లి మండలం బర్దీపూర్ గ్రామంలో గల తిరుమల నర్సింగ్ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డిచ్పల్లి ఎస్ఐ ఆరిఫ్ ఆధ్వర్యంలో సీఐ కె. వినోద్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, రోడ్ సేఫ్టీ జిల్లా సమన్వయకర్త వర్షతో పాటు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలు, హెల్మెట్ వినియోగం, సీట్?బెల్ట్ ప్రాధాన్యత, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని, భద్రతా నిబంధనలు పాటిస్తేనే సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని (అరైవ్ అలైవ్) అధికారులు సూచించారు.



## చంద్రంపల్లిలో మధ్యాహ్న భోజనం పథకం పై ఆకస్మిక తనికి నిర్వహించిన గ్రామ సర్పంచ్

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి.27

ఇందల్వాయి మండలంలోని చంద్రాలపల్లి గ్రామంలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని గ్రామ సర్పంచ్ అరటి రఘు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉందా లేదా పిల్లలకు సమయానికి సరైన భోజనం అందుతున్నదా అనే విషయాలను పరిశీలించారు. ఈ సంఖ్యలో గ్రామ కార్యదర్శి అరుణ తనిఖీల్లో భాగంగా పాల్గొన్నారు శుభ్రత పోషక విలువలు తదితర అంశాలను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి సర్పంచ్ అరటి రఘు స్వయంగా భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడాలని ఎక్కడ నిర్లక్ష్యం జరగకుండా అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సర్పంచ్ సూచించారు పిల్లలకు ఎల్లప్పుడూ నాణ్యమైన పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకుంటామని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్లు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు



# భరోసా కేంద్రం - పిల్లలకు రక్షణ, ధైర్యం






## నిజామాబాదులో భరోసా కేంద్రం 1వ వార్షికోత్సవ వేడుకలు

**నిజామాబాద్ రూరల్ జనవరి, 28 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలోని వినాయక్?నగర్?లో గల ఎస్?.ఆర్ జూనియర్ కాలేజ్లో భరోసా కేంద్రం 1వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ. దేవేందర్ రెడ్డి, 4 టౌన్ సీఐ సతీష్, భరోసా కేంద్ర కోఆర్డినేటర్ రోజా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది.

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ గి. బస్వా రెడ్డి మాట్లాడుతూ, పోక్సో కేసుల్లో బాధిత పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక వేదనలను గుర్తించి వారికి తక్షణ రక్షణ, సహాయం అందించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. భరోసా కేంద్రాలు బాధిత పిల్లలకు భద్రతతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించే వేదికలుగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, పిల్లల హక్కులను కాపాడడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని, ఎలాంటి అన్యాయాలు ఎదురైనా భయపడకుండా నమ్మకమైన పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందిస్తూ, లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో, కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లల భద్రతతో పాటు వారి భవిష్యత్తు నిర్మాణం కూడా ఎంతో ముఖ్యమని, దీనికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం మొత్తం కలిసి పనిచేయాలని ఆయన అన్నారు.

కార్యక్రమం ముగింపులో భరోసా కేంద్రం 1వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించారు.

# ఉపాధి హామీ పథకం కేంద్ర వైఖరిపై కూలీల వ్యతిరేకం

## ఎం.జి.ఎన్ రామ్ పథకాన్ని రద్దు చేయాలి: వి. ప్రభాకర్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజా జ్యోతి)**

ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ప్రజావ్యతిరేకంగా, కూలీల వ్యతిరేకంగా ఉందని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త ఎం.జి.ఎన్ రామ్ పథకాన్ని వెంటనే రద్దు చేసి, పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజిఎన్ఆర్ ఈజిఎస్) కొనసాగించాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిరికొండలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎమ్మెస్) ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలి అనే నినాదంతో వ్యవసాయ కూలీలతో ర్యాలీ నిర్వహించి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వి. ప్రభాకర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల మేలు కోసం వ్యవసాయ కూలీలపై కక్ష సాధిస్తూ, వారికి ఉపాధి లేకుండా చేయాలనే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కొత్తగా ఎం.జి.ఎన్ రామ్ పథకాన్ని తీసుకువచ్చి, కూలీల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తోందన్నారు.

వామపక్ష పార్టీలు, పేద ప్రజలు అనేక సంవత్సరాల పాటు పోరాడిన ఫలితంగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో ఎంజిఎన్ఆర్ ఈ జి ఏ చట్ట రూపంలో అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలకు ఉపాధి ఒక హక్కుగా మారిందని, నిరుపేదలు ఆకలి చావులు చావకుండా కనీస జీవనం సాగించగలిగారని అన్నారు.



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 12 ఏళ్లుగా ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోతలు విధిస్తూ, పేరు మార్చి, చట్టబద్ధ హక్కును తుంగలో తొక్కుతూ పథకాన్ని రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు ఉపాధి హామీ పనులకు కేంద్రం 100 శాతం నిధులు ఇచ్చేదని, ఇప్పుడు 60 శాతం మాత్రమే ఇస్తూ మిగతా బాధ్యతను రాష్ట్రాలపై నెట్టివేస్తోందని తెలిపారు.

ఉపాధి కల్పించడం రాజ్యాంగం కల్పించిన కనీస బాధ్యత అని పేర్కొన్న ఆయన, కూలీల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కొత్త ఎం.జి.ఎన్ రామ్ పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, ప్రధాన కార్యదర్శి బి. బాబన్న, కార్యదర్శి ఆర్. దామోదర్, ఏఐపికెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. రమేష్, ఏఐయుకేఎస్ కార్యదర్శి జి. సాయిరెడ్డి, జిల్లా కోశాధికారి ఎం. లింబాద్రి, జిల్లా నాయకులు బి. కిశోర్, జి. బాల్ రెడ్డి, జి. ఎర్రన్న, ఎల్. గోపి, మండల నాయకులు పి. ఎల్లయ్య, జే. రాజు, కట్ట రాములు, ఏ. ఆశిస్ తదితరులు

## తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు విభాగాధిపతిగా ప్రొఫెసర్ పి. కనకయ్య నియామకం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు విభాగాధిపతిగా ప్రొఫెసర్ పి. కనకయ్యను నియమిస్తూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు విభాగానికి చెందిన ప్రొఫెసర్ పి. కనకయ్య గతంలో విశ్వవిద్యాలయంలో పలు పరిపాలనా బాధ్యతలు, అడ్మిషన్లకు సంబంధించిన పదవులు నిర్వహించిన అనుభవం కలిగి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి. కనకయ్య తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్?లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు



## సీఎం కప్ ఏర్పాట్లపై ఎంపీడీవో సమీక్ష



ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 27

పాల్గొన్నారు సీఎం కప్పును ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్రావు జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ మైపాల్ ఇందల్వాయి సర్పంచ్ గంగమని గంగారం స్కూల్ టీచర్లు పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డు గ్రహీతగా డొంకేశ్వర్ మండల ఎమ్మార్వో నరేష్



నిజామాబాద్ జిల్లాడొంకేశ్వర్ మండల ఎమ్మార్వో నరేష్ తన విధి నిర్వాహణలో చూపిన అంకితభావం, పారదర్శకత, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన తీరు గాను ఉత్తమ అవార్డును అందుకున్నారు. రెవెన్యూ శాఖ పరిధిలో భూసంబంధిత సమస్యలు, ధరణి దరఖాస్తులు, పట్టాదారు పాస్?బుక్కులు, ఆదాయ--కుల ధ్రువపత్రాల జారీ వంటి అంశాల్లో వేగవంతమైన సేవలు అందించినందుకు ఆయనకు ఈ గౌరవం లభించింది. మండల స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, కార్యాలయానికి వచ్చిన ప్రతి సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేసిన ఎమ్మార్వో నరేష్ పనితీరును ఉన్నతాధికారులు ప్రశంసించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులోనూ సమర్థవంతంగా పనిచేసి, శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారుఅవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మార్వో నరేష్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన వ్యక్తిగత విజయం కాదని, కార్యాలయంలో పనిచేసే సిబ్బంది సహకారం, ప్రజల మద్దతు వల్లే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చరీ పాల్గొనగా కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ శ్రీకాంత్ సతీష్ పలువురు ప్రజాప్రతినిధులు, సిబ్బంది, స్థానికులు ఎమ్మార్వో నరేష్?కు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీల్లో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

**కమ్మర్ పల్లి జనవరి 27,ప్రజా జ్యోతి.**

కమ్మర్?పల్లి మండలం కొనసముందర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో ఐకెపి సిసి అడెల్లి రవి ఆధ్వర్యంలో మంగళవారం తీవ్ర పోషకాహార లోపం మరియు ,మోస్తరు పోషకాహార లోపం,ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడేలా ప్రత్యేకంగా సిద్ధం చేసిన న్యూట్రిషన్ ఫుడ్?ను అంగన్వాడి సిబ్బందికి అందజేశారు. చిన్నారుల్లో పోషక లోపాన్ని తగ్గించి,శారీరక అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఏ దుంపల లత, గ్రామ సంఘం మాజీ అధ్యక్షురాలు నస్రిన్ బేగం అంగన్వాడీ టీచర్ జంగిటి లక్ష్మి, అంగన్వాడి పిల్లల తల్లులు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఆర్ఐ సాయగౌడ్

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 27**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భీమ్?గల్? మండలం రెవెన్యూ శాఖలో విశేష సేవలందించి నందుకు ఆర్ఐ అన్నగోడల్లా సాయగౌడ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వం ప్రశంస పత్రం ని రావడంతో తహసిల్దార్ మొహమ్మద్ షబ్బీర్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, భీమ్?గల్? మండలం రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ.సాయగౌడ్ కు ప్రశంస పత్రం అందుకున్నారు.పురస్కారం అందుకున్న ఈ సందర్భంగా ఆర్ఐ సాయ గౌడ్ మాట్లాడుతూ,ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.వృత్తి పరమైన నైపుణ్యాన్ని అంకిత భావంతో నిర్వర్తిస్తూ, ఆత్మ విశ్వాసంతో ప్రజలకు మరింతగా సేవా భావంతో పనిచేస్తానని అన్నారు.రెవెన్యూ శాఖలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోఉండి సేవలందిస్తానని అన్నారు.ఆర్ఐ సాయ గౌడ్ కు ప్రశంస పత్రం పురస్కారం రావడం పట్ల రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డ్యూటీ అశ్విన్ బాబు, ఆర్ఐ లు మల్లేష్, స్వాతి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్, జూనియర్ అసిస్టెంట్ లు శివ,



పల్లవి,హారిక, శారద, రజిత, అంజయ్య, శ్రీకాంత్ చిన్న సాహెబ్, రికార్డ్ అసిస్టెంట్ రాహుల్, నరేష్ సిబ్బందితో మండలంలో గల పలువురు ప్రజా ప్రతినిధులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆర్ఐ తెలిపారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై- జాదవ్ సుహాసిని

**మెండోరా: జనవరి/ 27 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజా భద్రతకు పెద్దపీట వేస్తూ ఆదర్శవంతమైన విధి నిర్వహణతో గుర్తింపు పొందిన మెండోరా ఎస్సై జాదవ్ సుహాసిని కి, 77 వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈల త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ప్రశంసా పత్రం అందుకున్నారు. పోలీస్ శాఖలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం వంటి అంశాల్లో ఎస్సై చూపిన విశేష సేవలకు గాను ఈ గౌరవం దక్కింది.మెండోరా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమాలు, చట్టసంబంధ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించిన తీరు జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. ప్రత్యేకంగా మెండోరా మండలంలోని గ్రామాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు, రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణలో ఎస్సై కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా ఉంటూ విధి నిర్వహణ చేయడం పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.



ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై సుహాసిని మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, చట్ట సంరక్షణలో మరింత నిబద్ధతతో సేవలు అందిస్తానని తెలిపారు. ఎస్సై ప్రశంసా పత్రం అందుకున్నందుకు పోలీస్ సిబ్బంది,పలువురు అభినందనలు తెలిపారు.

## పరిశోధన, బోధన, హాజరు ఉన్నత విద్యకు బలం

### తెలంగాణ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరిరావు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజా జ్యోతి)**

పరిశోధనలో మెలకువ, పాఠ్యాంశాల సరళీకరణతో కూడిన నాణ్యమైన బోధన, విద్యార్థుల హాజరు --- ఇవే ఉన్నత విద్యకు ప్రధాన సోపానాలని తెలంగాణ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరిరావు పేర్కొన్నారు.తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ (కార్యదర్శి) ప్రొఫెసర్ ఎం. యాదగిరి, ఆడిట్ సెల్ (తనిఖీ విభాగం) డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, పరిశోధనతో పాటు తరగతి గది బోధన మరింత ప్రభావవంతంగా ఉండాలని, విద్యార్థుల హాజరు పెంపునకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే శిక్షణతో అనుసంధానిత కోర్సుల (అప్రెంటీస్?షిప్ ఎంబెడెడ్ కోర్సులు) ప్రాధాన్యతను వివరించారు. కళాశాలలు తమ పరిధిలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ, అభ్యాస ఫలితాలు (లెర్నింగ్ అవుట్?కమ్స్), పాఠ్యప్రణాళిక రూపకల్పన (కరికులం డిజైనింగ్), లిబోధన గంటల సంఖ్య (టీచింగ్ అవర్స్)లిపై ప్రిన్సిపాళ్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు అవసరమైన ప్రయోగశాలలు (లేబరేటరీలు), గ్రంథాలయాలు (లైబ్రరీలు), ఉద్యోగ నియామక అవకాశాలు (ప్లేస్మెంట్లు) కల్పించడంలో విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ తోడ్పడుతుందని ఉపకులపతి తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు హాజరయ్యారు.

## చింపాంజీ వేషాలతో కోతుల బెడదకు చెక్

**కమ్మర్ పల్లి జనవరి 27, ప్రజా జ్యోతి.**

కమ్మర్?పల్లి మండలకేంద్రంలో కోతుల బెడద కు వినూత్న ప్రయోగం చేశారు..గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో చింపాంజీ మాస్కులు , అమాక్స్?కులు ధరించి చింపాంజీ వేషధారణలో గ్రామంలో తిరగడం వలన.ఈ వేషధారణను చూసిన కోతులు భయభ్రాంతులకు గురై గ్రామాన్ని విడిచి పారిపోయాయి.ఎన్నాళ్లుగానో కోతుల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు ఈ చర్య ఊరటనిచ్చింది.ఇళ్లకు నష్టం కలిగిస్తూ ఇబ్బంది పెట్టిన కోతులు గ్రామం నుంచి వెళ్లిపోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల సృజనాత్మక ఆలోచనతో సమస్యకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గంగ జమున, గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామంలోని ప్రధాన కాలువ పూడికతీత



**రెంజల్, జనవరి 27(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రధాన కాలువను సర్పంచ్ సుహాసిని నితిన్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ గ్రామంలో గత పది సంవత్సరాలుగా గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆమె అన్నారు. గ్రామంలో నూతన పాలకవర్గం ఎన్నుకోబడిన తర్వాత చెరువులోకి నీరు వెళ్లేటువంటి ప్రధాన కాలువను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు జెసిబి సహాయంతో పూడిక తీయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క సమస్యను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహాయ సహకారాలతో పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ,ఓబీసీ సెల్ అధ్యక్షులు నితిన్, వార్డ్ మెంబర్లు గంగాధర్, రాజు,అనిల్, అశోక్, గ్రామ పెద్దలు కుర్మా సాయిలు, లక్ష్మణ్, దేవి, సాయిలు, ఖాజా,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలో హాస్టల్ సిబ్బందికి వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ



**నిజామాబాద్ రూరల్: జనవరి, 27 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ యూనివర్సిటీలో కామర్స్ సెమినార్ హాల్లో ఈరోజు ఉదయం ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్?కు చెందిన సూపర్వైజర్ ఆధ్వర్యంలో గత నెల డిసెంబర్ 29న అన్ని హాస్టల్స్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు హాజరైన హాస్టల్ సిబ్బందికి సామర్థ్య ధృవీకరణ పత్రాలను వైస్? చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు గారి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా వైస్? చాన్సలర్ మాట్లాడుతూ హాస్టల్స్?లో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు మంచి నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ యాదగిరి, చీఫ్ వార్డెన్ రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, వార్డెన్స్ గంగాకిషన్, జ్యోత్స్న, కిరణ్ రాథోడ్?లతో పాటు అన్ని హాస్టల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడపల్లిలో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన కార్యక్రమం.



**బోధన్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో గల ఐకేపీ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ఆధ్వర్యంలో 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరంపై మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ భర్తలకు, పిల్లలకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారి తీస్తుందని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక.

**బోధన్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**
నవీపేట్ మండలంలోని ఉపసర్పంచ్?ల ఐక్యత మరింత బలపడింది. మండల స్థాయిలో ఉపసర్పంచ్?ల సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్?ల ఫోరానికి మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో నాడాపూర్ ఉపసర్పంచ్ గొంటి రాజు మండల ఉపసర్పంచ్?ల ఫోరం అధ్యక్షునిగా ఎంపికయ్యారు. అలాగే అనంతగిరి ఉపసర్పంచ్ రాజశేఖర్ ఉపాధ్యక్షుడిగా, శివతాండ గ్రామ ఉపసర్పంచ్ జీవన్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా, కోస్లి ఉపసర్పంచ్ సందీప్ కోశాధికారిగా బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ ఏరియా మూస సలహాదారుడిగా వ్యవహరించనుండగా, మోకన్?పల్లి, అబ్బాపూర్(యం), పోతంగల్ గ్రామాల ఉపసర్పంచ్?లు కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపసర్పంచ్?లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషిస్తామని, ఉపసర్పంచ్?లకు సంబంధించిన సమస్యలను ఐక్యంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,



ఎంపీ ధర్మపురి అరవింద్ సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ముందడుగు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్?లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బోధన్‌లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్.



**బోధన్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణను నిరాటంకంగా చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్?లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్?ను ఆమె సందర్శించి, ఎన్నికల సామాగ్రి పంపిణీకి అనుకూలతను పరిశీలించారు. బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ కోసం పాఠశాలలోని గదులను పరిశీలించారు. రవాణా సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, భద్రతాపరమైన అంశాలపై అధికారులతో చర్చించారు. ఎన్నికల ప్రక్రియలో



ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణతో కలిసి డిస్ట్రిబ్యూషన్ నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు సాఫీగా, పారదర్శకంగా జరగాలంటే అన్ని మౌలిక సదుపాయాలు సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీపోలింగ్? కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ విఠల్? తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 6న నిజామాబాద్ రూరల్‌కు సీఎం రేవంత్ రెడ్డి

## భారీ బహిరంగ సభకు స్థల పరిశీలన

నిజామాబాద్ రూరల్: జనవరి, 27 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 6న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని సందర్శించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన నేపథ్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించి నిజామాబాద్ రూరల్ మండలం కేశపూర్ గ్రామ శివారులోని ప్రైవేట్ స్థలాన్ని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరిశీలించి, స్థల సేకరణ చేపట్టినట్లు వెల్లడించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత నాయకులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,



కేశపూర్ సర్పంచ్ గంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సాయి రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో విద్యుత్ శాఖ ప్రజాబాట.

### సమస్యలపై నేరుగా పరిశీలన.



**బోధన్ జనవరి 27 (ప్రజాజ్యోతి).**
ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న వివిధ విద్యుత్ సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న కరెంట్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్?ఫార్మర్ సంబంధిత ఇబ్బందులను ఏఈ కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలన్నింటినీ నమోదు చేసుకున్న అధికారులు, వాటిని ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలోనే ప్రజల సమస్యలను తెలుసుకొని, వేగంగా పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏఈ కిషోర్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమ్మేటి సత్యం, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలపై బీజేపీ దిశానిర్దేశం.

### పోటీదారులకు మార్గనిర్దేశం చేసిన జంగం మధుకర్ రెడ్డి.

**బోధన్ జనవరి 27 (ప్రజాజ్యోతి)**
రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ జంగం మధుకర్ రెడ్డి పిలుపునిచ్చారు.
బోధన్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ జంగం మధుకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పోటీదారులకు ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకొని ఇంటింటి ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ జంగం మధుకర్ రెడ్డిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరేళ్ళ శ్రీధర్, నీలం సర్పంచ్ యోగేష్, ఎదపల్లి సర్పంచ్ రాంచందర్, పట్టణ మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్?తో పాటు ధర్మన్న, పవన్ కుమార్, ఏనుగంటి గౌతమ్ గౌడ్, గాదె సందీప్, మీర్జాపురం అరవింద్, పప్పుల వేణు, గుంత గంగాధర్, కందికట్ల వాసు, దేవుకట్టే శివరాజ్, కలికొటే కృష్ణ, కుమార స్వామి, కస్ప లింగం, వినోద్, రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

